Reg. No. 1118.

విడిప్రతిక ఒక అణా.

ఆంధ్రపత్రిక

ఆంధ్రపత్రిక

Founder ; K. NAGESWARA ROW

VOL 32· THE ANDHRA PATRIKA MADRAS, TUESDAY, 1-5-1945 No, 25

ఫాసిస్టు నియంత ముసోలినీని చంపివేశారు

ఇటలీ దేశభక్తుల చర్య

ఇంకా 17 మంది ఫాసిస్టు నాయకులను కూడా హతమార్చారు

రోమ్, ఏప్రిల్ 29: ముసోలినిని, ఇతర ఫాసిస్టునాయకులను ఇటాలియన్ దేశభక్తులు తుపాకులతో కాల్చి మరణదండన అమలుజరిపినట్లు మిలాన్ రేడియో ప్రకటించింది. రిపబ్లికన్ ఫాసిస్ట్‌పార్టీ ప్రధాన కార్యదర్శి అల్లిసాండ్రో పవొలినీ, ఫాసిస్ట్‌పార్టీ మాజీకార్యదర్శి కార్లో స్కోర్జా, ముసోలినీ సతి క్లారాపెటాచీ, లుకూడా ఫాసిస్ట్ నియంతతో పాటు మృత్యువాత పడ్డారు.

కోమోపట్టణ సమీపంలో సుంక శాఖాధికారులు ముసోలినీని గురువారంనాడు అరెస్టుచేసినట్లు వార్తవచ్చినది.

లండను, ఏప్రిలు 29: ఇటలీలో ముసోలినిని, ఇటలీ నియంతగా 23 సం||లు పనిచేసి తన దేశాన్ని వినాశకరమగు యుద్ధంలో దించినవాడు, దేశభక్తులచే కాల్చి చంపబడెనని, మిలాను రేడియో ప్రకటించెను. అతనితోపాటు మరో 17 గురు ఫాసిస్టు నాయకులు గూడ చంపబడిరి.

కమ్యూనిస్టు అయినటువంటి వైస్ ప్రీమియరు పాల్మిరో టోగ్లియాటిగారు, రేడియో ఉపన్యాసానంతరం ముసోలినికి శిక్ష అమలుజరుపబడెను. ఫాసిస్టు నాయకులకు న్యాయవిచారణ అవసరంలేదు వారికి తప్పనిసరి వారి ప్రాణాలు పుచ్చుకోవల

2 వ పేజీ చూడుడు

ఇంగ్లాండుకు ఆకిన్‌లిక్ ప్రయాణం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 29: భారతసర్వసేనాని సర్ క్లాడ్ ఆకిన్లెక్ మన ఉద్యోగానికి సంబంధించిన పనిమీద ఇండియానుండి ఇంగ్లాండుకు వెళ్లారని ఆక్కడకొద్దిరోజులు ఉంటారని ప్రభుత్వప్రకటన తెలుపుచున్నది.

హిట్లర్ మరణించాడా?

స్టాక్‌హోం, ఏప్రిల్ 29: ఈ మధ్యాహ్నం హిట్లర్ మరణించాడని స్వీడిష్ స్కాండినేవియన్ టెలిగ్రామ్ బ్యూరో బర్లిన్ నుంచి తెలుపుతున్నది. మిలిటరీ వర్గాల్లో ఈ కబురు పొక్కినట్లు, యీ పుకారు ధృవపడినట్లూ బర్లిను తెలియవచ్చింది. బర్లిన్ నగరం టియర్ గార్టెన్ లోని నాజీల భూగర్భ కార్యస్థానం లో హిట్లర్ ప్రాణాలు విడిచాడని ఈవార్తలు తెలుపుచున్నవి. హిట్లర్ ఆఖరుగడియల్లో చెంత గోబెల్సు ఉన్నాడట. నాజీ పార్టీ ఆర్థిక శాఖాధిపతి మాక్స్ ఇమాన్ చేతులారా ప్రాణం తీసుకున్నాడని మరో కబురు తెలుస్తున్నది.

సెక్యూరిటీ కౌన్సిలు

అరబ్బీరాజ్యాల నిర్ణయం

శాన్ ఫ్రాన్సిస్కో, ఏప్రిలు 29: ప్రాచ్య అరబ్బీ రాజ్యాల ప్రతినిధులు (శాన్ ఫ్రాన్సిస్కోకు వచ్చినవారు) నాడు సమావేశం జరిపి ప్రపంచ స్వతంత్రతకు ఏర్పడే కౌన్సిలులో 14 రాజ్యాలకు సభ్యత్వం వుండాలనీ, 11 రాజ్యాలకు చాలదనీ ప్రతిపాదించడానికి తీర్మానించుకున్నారు.

భావి ప్రపంచశాంతి సమస్య

సర్ రామస్వామి మొదలియార్‌గారి ప్రసంగం

శాన్ ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 29: సర్ ఏ. రామస్వామి మొదలియార్‌గారు శాన్ ఫ్రాన్సిస్కో మహాసభలో ప్రసంగిస్తూ "ఇదివరకు [illegible] భారతదేశం [illegible]" [illegible]

ఆస్ట్రియాలో కొత్త ప్రభుత్వం

కారల్ రెన్నర్‌కు ఛాన్సలర్ పదవి

లండన్, ఏప్రిల్ 29: ఏడేండ్ల క్రితం హిట్లరు స్వాధీనపరచుకున్న ఆస్ట్రియా దేశం యీదినం జర్మన్ దేవనుండి విడిపోయి ఒక తాత్కాలిక ప్రజాప్రభుత్వమును స్థాపించుకొన్నది.

ఛాన్సలరు కారల్ రెన్నర్ నాయకత్వమున ఆస్ట్రియాలో తాత్కాలిక ప్రభుత్వ మేర్పడెనని యీదినం మాస్కో రేడియో ప్రకటించినది.

ఛాన్సలర్ రెన్నర్ గారికే విదేశాంగము [illegible]

మంత్రివర్గంలో ముగ్గురు సోషల్ డెమాక్రాటిక్ పార్టీవారు నలుగురు క్రిస్టియన్ సోషలిస్టులు ముగ్గురు కమ్యూనిస్టులు ఏపార్టీకి చెందనివారు ముగ్గురు కలరు.

డా|| ఛాన్సలర్ రెన్నర్ గారు సోషల్ డెమాక్రాటిక్ పార్టీవారు. 1938 సంవత్సరం జర్మనీ, ఆస్ట్రియాను స్వాధీనముచేసుకొన్నప్పుడు రెన్నర్ గారు అప్పటి ప్రభుత్వాధ్యక్షులుగా నుండినారు. [illegible] సోషల్ డెమాక్రాటిక్ పార్టీవారు క్రిస్టియన్ సోషల్ పార్టీవారు కమ్యూనిస్టు వియన్నాలో సభచేసి యీదినం తాత్కాలిక ప్రభుత్వం స్థాపించుటానికి నిశ్చయించారని మాస్కో రేడియో తెలుపుచున్నది.

[illegible]

ఫ్రాంక్ హోన్నర్ అనే కమ్యూనిస్టు దేశాంగ మంత్రిగా నియమింపబడెను.

(అ. ప్రె. రాయిటర్.)

నాజీల జిత్తులమారి వ్యర్థం

రష్యా ప్రకటన

లండన్, ఏప్రిల్ 29: జర్మనీ లొంగిపోతానన్నదనే పుకారును నిరాకరిస్తూ ప్రకటన [illegible] మాస్కో నుంచి స్పష్టంగా ప్రకటించారు. అగ్రరాజ్యాల వారి మధ్య భేదాలు పుట్టించడానికి, నాజీలు [illegible] పన్నాగం పన్నారనీ, ఈ [illegible] వ్యర్థమని [illegible].

[illegible]

మా మైత్రికి చలనంలేదు

"ఎంతకైనా తెగించి హిట్లరుకింకరులు [illegible]

వార్తవిశేషాలు

[illegible]

మరొక వదంతి

[illegible]

స్పానిష్ రిపబ్లికు సమాఖ్య

ఫ్రాన్సులో జరుగుతుంది

[illegible]

(రాయిటరు)

అమెరీ కుమారుని అరెస్టు

ఇటలీ దేశభక్తుల చర్య

[illegible]

తాత్కాలిక కేంద్ర ప్రభుత్వం

33 గురు రాష్ట్రప్రతినిధులతో కేంద్రఫెడరల్‌బోర్డు

శ్రీ రాజగోపాలాచారిగారి కొత్త సూచన

బొంబాయి, ఏప్రిల్ 30: ప్రతిష్టంభనా పరిష్కారానికిగాను సప్రూ సంఘ సూచనకు ప్రత్యామ్నాయంగా శ్రీ చక్రవర్తుల రాజగోపాలాచార్యులు కొత్త సూచన ఒకటి ప్రతిపాదిస్తున్నారు. ఇప్పటి రాజ్యాంగం ప్రకారం వీలైనంత తొందరలో అన్ని రాష్ట్రాలలోను మంత్రివర్గాలు ఏర్పడవలెను. రాష్ట్రాల ప్రతినిధులతోచేరి కేంద్ర ఫెడరల్ బోర్డు ఏర్పడాలి. ఈబోర్డుకు ఉత్తరవాదిగా కేంద్రంలో మంత్రివర్గం ఏర్పాటుచేసి తాత్కాలిక ప్రభుత్వస్థాపన చేయవలెను—ఇది శ్రీ రాజగోపాలాచార్యులవారి సూచన.

హిందుస్థాన్ అనే లక్నో ఇంగ్లీషు వారపత్రికలో ఆచార్యులవారు ఇలా వ్రాస్తున్నారు.

అన్ని రాష్ట్రాలలోను వీలైనంత తొందరగా [illegible]

ప్రిస్కో సభలో మళ్లీ ప్రతిష్టంభన

అర్జెంటైనా సమస్యతో పోలిష్‌సమస్యపోలిక

శాన్ ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 30:- పోలెండుకు ప్రాతినిధ్య మివ్వాలనన్న సమస్య [illegible]

7 వ కాలం చూడుడు

మేదినోత్సవంనాటికి బర్లిన్ గెలవాలని రష్యన్ల పట్టుదల

రాజధానిని రక్షిస్తున్న సేనలను చీలదియ్యడానికి ఎత్తు

కౌంట్ బెర్నడోట్ మళ్లీ హిమ్లర్‌ను కలిసికొన్నాడట

స్టాక్‌హోం, ఏప్రిల్ 29: కౌంట్ ఫోక్ బెర్నడోట్ మళ్లీ ఇవ్వాళ హిమ్లర్‌ను కలుసుకున్నాడని. స్వీడిష్ [illegible]

లండను ప్రతికార్యాలయములు [illegible]

మాస్కో, ఏప్రిల్ 29: మే దినోత్సవం నాటికల్లా బర్లిన్‌లో విజయం సాధించాలనే ఉద్దేశంతో పోరు సలుపుతున్నవి. రష్యన్ సేనలు ఉత్సవం ఇంకొక రోజుమాత్రమే ఉన్నందువల్ల యుకోవ్, కోనీవ్‌లు నగరమధ్యంలోకి పెద్దఎత్తున విజృంభించారు. అంటర్‌డెన్ లిండెన్‌వద్ద ఉభయులు కలుసుకొని జర్మన్ సేనలను చీల్చివేయాలని వారి ఉద్దేశం.

[illegible]

మ్యూనిక్‌లో మిత్రసేనలు

మిగతా అన్నిరంగాలలోనూ ముందడుగు

పారిస్, ఏప్రిల్ 29: అమెరికా ఆర్మీ సైన్యం [illegible] మ్యూనిక్‌లో [illegible]

ఆశాభంగం

లండన్, ఏప్రిల్ 27: [illegible]

ప్రకటన

పాలకొల్లులో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతి పత్రికలను వారి స్వంతబాధ్యతపై అమ్ముటకు శ్రీ కోసూరి సుబ్బరాజుగారిని శ్రీ యస్. సుబ్రహ్మణ్యంగారి స్థానే మా న్యూస్ వెండరుగా ది 1-5-45 నుండి నియమించినాము.

మేనేజరు.

గంటలపంచాంగం

పార్థివ సం॥ నిజచైత్ర బ॥ చవితి
1945 సం॥ మే 1 మంగళవారం
మం॥ చ రా 8-39 జ్యే ప 9-41 వర్జ్యం పా 6-6 మొ 7-47 వరకు
బ॥ పంచమి మే 2 బుధవారం
బు॥ పం రా 8-58 మూల ప 10-51 వర్జ్యం ప 9-10 మొ 10-51 పునః వ రా 8-46 మొ 10-25 వ.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ నిజచైత్ర బ॥ చవితి
మంగళవారము

ద్రావిడ ప్రాణాయామం

శాన్‌ఫ్రాన్‌సిస్కోలో సమావేశమైన శాంతి మహాసభకు భారతజాతి ప్రతినిధులను పంపలేదు భారతదేశం తరఫున నేడా సభలో పాల్గొంటున్నవారు ప్రభుత్వ నియమితులేగాని, ప్రజాప్రతినిధులు కారు. ఈ విషయం జగత్ప్రసిద్ధమైనది. భారత ప్రజాప్రతినిధులే శాంతి సభలో భారతదేశం తరఫున పాల్గొనటానికి అర్హులనీ, బ్రిటిషు సామ్రాజ్యవాదులచే నియమితులైన వ్యక్తులు సభలో పాల్గొనటంకంటె భారతదేశానికి శాంతి సభలో స్థానం లేకపోవటమే మేలని గాంధిమహాత్మ డిటీవల భారత ప్రజాభిప్రాయాన్ని స్పష్టపరచివున్నాడు. ప్రత్యేక తీర్మాన రూపంగా కాకపోయినా, భారత శాసనసభవారు కూడా శాంతి సభకరుగుతున్న భారతప్రభుత్వ సభ్యులు ప్రజాప్రతినిధులు కారని విస్పష్టంగా ప్రకటించినారు. శాన్‌ఫ్రాన్‌సిస్కో నగరంలోనే ఒకమూల శాంతిసభ జరుగుతూవుండగా వేరొకమూల విజయలక్ష్మి ప్రభృతులు, భారత ప్రాతినిధ్యం యొక్క గుట్టుమట్టులను బయటపెట్టుతూ వున్నారు.

భారతప్రజాభిప్రాయ మీవిషయంలో ఏకగ్రీవంగానూ, అసందిగ్ధంగానూ వెలువడిన సంగతిని శాంతిసభకుహాజరైన నానారాజ్య ప్రతినిధులు గుర్తించకుండా వుండలేరు. అంతేకాదు. ప్రభుత్వనియమితులైన సర్ ఏ. రామస్వామి ప్రభృతులపై సైతము ఈప్రచారం కొంతవరకు పనిచేయక పోలేదు సర్ రామస్వామిగారి సైదోడైన సర్ ఫిరోజ్ ఖాన్ నూన్‌గారు ఇండియా అధినివేశ ప్రతిపత్తిని అనుభవిస్తున్న దంటూ అవాకులూ,చవాకులూమాట్లాడి నలుగురిలో ఇదివరకు నవ్వుల నాలైనారు సర్ రామస్వామిగారు మాత్రం అంత అన్యాక్కంగా ప్రవర్తించనందుకు సంతోషించవచ్చు. శాంతిసభలో భారతదేశం తరఫున మాట్లాడుతూ అనాదినుంచీ భారతీయులు శాంతిప్రియులేననీ, భారతదేశం పరాక్రమణకు ఏనాడూ పూనుకొనలేదనీ, మీదుమిక్కిలి, నానాదేశప్రజలకూ భారతదేశమే శరణ్యమిచ్చినదనీ, గత ఐరోపా సంగ్రామంలో ప్రపంచ స్వాతంత్ర్యానికోసం భారతజాతి తన రక్తం ధారపోసిందనీ, సర్ రామస్వామిమొదలియారుగారన్నారు. చైనా విషయంలోనూ, స్పెయినువిషయంలోనూ, అబిసీనియా విషయంలోనూ కాంగ్రెసువారు మొదటినుంచీ పరాక్రమణను ఖండించి, ప్రజాస్వామ్య సత్వాలనుఅభిమానిస్తూనేవచ్చారు. సర్ రామస్వామి మొదలిగారు కాంగ్రెసుపేరును ప్రకటించటానికి మొహమాటపడినా, అందరికంటె ముందు 1931 లోనే భారతీయులు చైనాపట్లసానుభూతిని చూపిన విషయాన్ని ఉదాహరణగా సూచించారు. నేడు జరుగుతున్న రెండవ ప్రపంచ సంగ్రామంలో చైనా భారతీయులు చేసినత్యాగం అనమానమైనది. 25 లక్షల మంది భారతయోధులు వివిధరణరంగాల్లోనూఅద్వితీయమైనశౌర్యప్రతాపాలను ప్రదర్శించారు. అమాయకులునూ నిరపరాధులునైన అబిసీనియా ప్రజల స్వాతంత్ర్యాన్ని పునరుద్ధరించి పెట్టారు. సర్ రామస్వామిగారు సభలో చెప్పలేదే గాని ధనమూలంగా నైతేనేమి, వస్తురూపంగా నైతేనేమి భారతదేశంవల్ల బ్రిటను పొందినలాభం తక్కువైనదిగాదు. అనల్పమైన ఈ భారత సహాయమే లేకపోతే మిత్రరాజ్యాలకీనాడు విజయలక్ష్మి కటాక్షవీక్షణమబ్బివుండేదికాదన్నమాట నిజమే. అంతెందుకు, బ్రిటిషువారు భారతప్రజాభీష్టాన్ని పాలించి, భారతీయుల స్వచ్ఛంద సహకారాన్ని పొందినట్లయితే ఇదివరకెన్నడో మిత్రులకు విజయం లభించివుండేది. అదేమైనప్పటికీ, రెండు ప్రపంచయుద్ధాల్లో భారతీయులు చేసిన మహాత్యాగానికి ఫలితమేమి? ప్రపంచ స్వాతంత్ర్యానికై భారతయోధులు రక్తమోడ్చినారనీ, అబిసీనియా విమోచనాన్ని సాధించి పెట్టినారనీ సర్ రామస్వామిగారన్నమాటలో అతిశయోక్తి ఆవంత కూడా లేదు. ఇతరులందరి స్వాతంత్ర్యంకోసం భారతీయులు త్యాగం చేశారు; తమ దేశంలో తాము మాత్రం పరతంత్రంగా వున్నారు. దరిదాపులేని పరదేశస్థులందరికీ నిలదాచుకునేందుకు తమదేశంలో శరణ్యమిచ్చారు. తాము మాత్రం విదేశాలలో దిక్కుమాలిన స్థితిలో వున్నారు. ప్రపంచేతిహాసంలోఇంతకంటె విడ్డూరమైన, విషాదకరమైన విషయమింకోటి వుండబోదు.

ఆర్థిక, సాంఘిక అక్రమాలే యుద్ధాలన్నిటికీ మూలకారణాలనీ, మానవుల ప్రధానహక్కులను జాతినిబట్టిగాని, మతాన్ని బట్టిగాని, రంగునుబట్టిగాని వేరుపరచటానికి వీలులేదనీ ప్రకటించి సర్ రామస్వామిగారు పరోక్షంగా భారతస్వాతంత్ర్యంకూడా అవసరమనీ, బ్రిటిషువారి వలసరాజ్యవిధానం ఆక్షేపణీయమనీ సూచించారు. ప్రభుత్వనియోజితులైన కారణంచేత సర్ రామస్వామి మొదలిగారింత అన్యాపదేశంగా మాటాడవలసివచ్చింది గాని వీరే నిక్కమైన ప్రజాప్రతినిధులై నట్లయితే ఇంతటి ద్రావిడ ప్రాణాయామం అవసరమయ్యేదికాదు. భవిష్యత్ప్రపంచశాంతి భద్రతలను నిర్మించబోయే సభలో భారత స్వాతంత్ర్య సమస్య ప్రత్యక్షంగా చర్చించబడక పోవటం విచారకరము. గాంధిజీ చెప్పినట్టు భారత స్వాతంత్ర్యం లేనిది ప్రపంచశాంతి అసంభవము.

వెనిస్ పతనమైంది

మిలాన్ మిత్రసేనల చేజిక్కింది

లండన్, ఏప్రిల్ 29: వెనిస్‌నగరంలోని దేశభక్తదళాలు తిరుగుబాటుచేసి నగరాన్ని స్వాధీనం చేసుకొన్నారని రోమ్‌రేడియోలో చెప్పారు. 8 వ సైన్య బలగాలుకూడా వెనిస్‌లో ప్రవేశించాయి.

మిత్రసేనలు మిలాన్‌లో ప్రవేశించాయి. దేశభక్తదళాలే నగరాన్ని స్వాధీనపర్చుకొన్నాయని లోగడవచ్చిన వార్తలవల్ల తెలుస్తోంది.

అమెరికా కవచదళాల తొలాకు అగ్రబలగాలు కోమోను సమీపించాయి. 5-వ సైన్యానికిచెందిన కొంత యుద్ధసైనికులు గర్దాసరస్సుకు ఉత్తరాన ఉన్నారు. వెనిస్‌కు పడమటకు 45 మైళ్లలో ఉన్న వెసెంజాను 5 వ సైన్యబలగాలు స్వాధీనం చేసుకొన్నాయి.

ఇటలీ ఈశాన్య భాగంలోని (టినిసోరాష్ట్రం) విముక్తి పొందిందని మిలాన్‌రేడియోలో చెప్పారు. దీన్నిబట్టి ఉత్తర ఇటలీలో నాజీల, ఫాసిస్టుల ప్రతిఘటన పూర్తిగా చితికి పోయిందనే అనవచ్చు. ఈ రాష్ట్రరాజధాని ట్రెంటో వెనిస్‌కు ఉత్తరాన 17 మైళ్లలో ఉంది.

వారీస్‌లోని ఫాసిస్టు నాయకులను కొందరిని దేశభక్తదళాలు ఉరితీశాయి. 3 వేలమందిని అరెస్టుచేశాయి.

మార్షల్ గ్రాజియానీ నాయకత్వాన ఉన్న లిగూరియన్ సైన్యం లొంగుబాటు విషయమై ఉత్తరప్రత్యుత్తరాలు జరుగుతున్నాయని తెలుస్తోంది.

ఇంతవరకూ మిత్రసేనలకు చిక్కిన ఖయిదీలసంఖ్య ఒకలక్ష. ఈసంఖ్య ఇంకా పెరుగుతున్నది.

తన నాయకత్వాన ఉన్న ఫ్రెంచిసేనలు కొన్ని ఇటలీలో యుద్ధం చేస్తున్నాయని ఐసెను హోవర్ ప్రకటించాడు.

జర్మనులు పారిశ్రామిక సంస్థలనూ, యంత్రాలనూ తరలించుకు పోకుండానూ, నాశనం చేసి పోకుండానూ చూడవలసిన బాధ్యత దేశభక్తదళాల మీద ఉందనీ, ఇటలీ భవిష్యత్తు ఈ పనిమీదనే ఆధారపడి ఉంటుందనీ, జనరల్ మార్క్‌క్లార్క్ దేశభక్తదళాలను ఉద్దేశించి ఒక ప్రకటన చేశాడు.

వార్త వెల్లడించినవాడు

అమెరికన్ ప్రముఖుడు టాంకన్నలీ

ఇంకా ప్రామాణికమేనంటాడు

న్యూయార్క్, ఏప్రిల్ 29: జర్మనీ నాశనమన్న వార్త చేరిందనీన్నీ, సుప్రీం కార్యాలయంద్వారా ఈవార్త తెలుపబడుతుందనీన్నీ ఎసోసియేటెడ్ ప్రెస్ విలేఖరికి మొదట్లో తెలిపిన "అధికారి" సెనేటర్ టాంకన్నలీ అని తర్వాత పసిగట్టారు. ఈయన సాన్‌ఫ్రాన్సిస్కో పోయిన అమెరికన్ దళంలో ఒకడు సెనేట్ వైదేశిక సమితి అధ్యక్షుడు.

పేరు చెప్పకుండా ప్రచురించుకునే షరతుమీద ఈ వార్త తెలుపుతున్నానని టాంకన్నలీ మొదట్లో మరతు పెట్టాడట, కాని ట్రూమన్ ఈ వార్తను కాదన్నపుడు మరతు వదలుకున్నాడు. జర్మనీలో బకెందన్న ప్రకటనకోసం "ఏక్షణానికాక్షణం" నిరీక్షిస్తున్నానన్నాడు.

అధ్యక్షుడు ట్రూమన్ కాదనక పూర్వము కాదన్న తరువాతనుగూడా టాంకనలీ తనకీవార్త ఎలా తెలిసిందీ చెప్పనంటే చెప్పనన్నాడు. ప్రమాణంగా ఏంచుకో వగ్గచోట్లనుంచే తెలిసిందన్నాడు.

మోలటోవ్ - స్టెటినియస్ సంభాషణ

సాన్‌ఫ్రాన్సిస్కోలో ఇవ్వాళ మోలటోవ్, స్టెటినియస్ ఆశ్చర్యంగా కలుసుకొని ట్రూమన్‌కు చర్చిలుకూ స్టాలిను పంపిన ఉత్తరంవైనం చర్చించుకున్నారని, హిమ్లర్ సూచనలను తోసివేయవలసిందిగా శిఫారసు చేశారని సోవియటువరంతో చనువుగా ఉన్నవారివల్ల తెలుస్తున్నది.

సింహంలా గర్జించి పిల్లివలె చప్పబడ్డాడు

ఫ్రిస్కోలో మోలటోవ్

(అమెరికన్ అసోసియేటెడ్ ప్రెస్)

శాన్‌ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 29: శాన్‌ఫ్రాన్సిస్కో సభకు సింహగర్జనలు చేస్తూ వచ్చిన సోవియెట్ విదేశాంగమంత్రి మోలటోవ్ సర్వసభ్య సమావేశానికి పిల్లిమాదిరిగా అధ్యక్షత వహించాడు. చెకోస్లోవాకియా, లెబనాన్ మొదలైన రాజ్యాల ప్రతినిధులు ప్రసంగిస్తున్నంతసేపూ మోలటోవ్ బహు ఓపికగా నోట్స్, వ్రాసుకుంటూ కూచున్నాడు.

అధ్యక్షస్థానాన్ని అలంకరించబోతూ మోలటోవ్ ఇలా ప్రసంగించాడు: "నల్గురు అధ్యక్షులలో నన్ను కూడా ఒకరినిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞుణ్ని. మీకంటెంచి రష్యన్ భాష మాట్లాడనిచ్చినందుకు కూడా కృతజ్ఞత తెలుపుతున్నాను."

ముసోలినీ

1 వ పేజీ తరువాయి

సించే పని ఉపప్రధాని తెలిపెను. ఉత్తర భాగం దాస్యవిముక్తి నమసరించి వెంటనే ఇటలీ ప్రభుత్వం అంతా పూర్తిగా మారవలసిందేగాని అనుకున్నట్లు సంస్కరణాలు పనికిరావని అతడు ఘట్టిగా చెప్పెను.

ఇటలీలో రాజకీయపక్షాలన్ని రహస్య సమావేశాలు జరుపుచున్నవి. రాజరికం పట్లగాని ప్రధాని బొనోమిపట్లగాని కమ్యూనిస్టుపార్టీ వైఖరి యెట్లుంటో తెలియక పోవుటవల్లనే అతివాదులకు మితవాదులకు బాహాటమైన పోరు జరుగలేదు. మాస్కో ప్రాబల్యంగల టాగ్లియాటి (కమ్యూనిస్టు) గారి రాజనీతి, ఉత్తర భాగమునందలి ప్రజోద్యమోత్సాహమును ఎంతవరకు తీర్చిదిద్దగలదోనని ఇటలీలోని రాజకీయవేత్తలందరు ఆందోళనపడుచున్నారు.

శవాల ప్రదర్శనం

తుపాకిగుండ్లకన్నాలతో పడియున్న రీతిలో ముసోలిని శవాన్ని మిలాను నగరంలో పియాజా టారిటో యందు గుంపులు గుంపులుగ జనంవచ్చి చూస్తున్నారు. మరో 17 గురు ఫాసిస్టు నాయకుల శవాలుగూడ ప్రక్కనపడియున్నవి. ఆచ్చోటనే ఫాసిస్టులు యిటీవల 15 గురు పేట్రియట్లను (దేశాభిమానుల పార్టీ) చంపివేసిరి.

అంతకుముందే ముసోలిని శవాన్ని స్విట్జరులండు సరిహద్దులు చేరువను కోమోపురము పార్కులో ప్రదర్శించారు. మిత్రరాజ్యాల పత్రికా ప్రతినిధులకు ముసోలిని శవం చూపబడింది.

రిపబ్లికను ఫాసిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి అల్లిసాండ్రో పవొలినిగారు, మాజీ కార్యదర్శి కార్లోస్కోర్జా, ముసోలిని భార్య క్లారా పెటాక్సిగూడ చంపబడిరి.

గురువారంనాడు ముసోలిని కోమోవద్ద పేట్రియట్లు పోలీసుచే అరెస్టు చేయబడెను. ఆవార్త రోమునగరం చేరగానే ఇటలీ హైకోర్టులో వారిని విచారించమని పబ్లికు ప్రాసిక్యూటరు కోరెను.

ముసోలిని ప్రభుత్వమునందు మంత్రిగను రిపబ్లికను సేనలు గార్డు కమాండరుగ నుండిన సీనియరు రిక్సిగారు, మిలానులోని సేనలు లిబరేషను కమిటీకి లొంగిపోయెను.

అదివరకు ఫాసిస్టుపార్టీ కార్యదర్శిగ నుండిన అచిలిస్టేర్సు గారు మిలానులో అరెస్టు చేయబడి, సుమాకితో పేల్చి చంపబడెనని స్విసు రేడియో ప్రకటించెను.

వరేసేయందు కొందరు ఫాసిస్టునాయకులను పేట్రియట్సు చంపిరని నేటిరాత్రి రోమురేడియో ప్రకటించెను. 3000 మంది అరెస్టుచేయబడిరి. స్టిఫానీవార్తా సంస్థ సంపాదకుడును ఏర్నెస్టు గజానోకూడ ముసోలినితోపాటు, కోమోరాష్ట్రంలో డోంగోయందు వీపుపై తుపాకులతోకాల్చిమరణదండన విధింపబడిన 17 గురిలో నొకడు.

రోములో ఉత్సాహం

ముసోలినీ మరణదండనవార్త రోము నగరంలోను, దక్షిణ ఇటలీలోను ఆనందం కలిగించి, ఇటలీ స్వాతంత్ర్యం బడసినట్లు ప్రజలు సంతోషిస్తున్నారని, రాయిటరు రోము విలేఖరి తెల్పుచున్నాడు.

ఇటలీలోని ప్రస్తుత చర్యలవలన యీ దేశానికిగూడ విజయవంతమగు దేశాలతోపాటు స్థానం రాగలదని ఇటలీ ప్రజలు ఆశించుచున్నారు. ఉత్తర భాగంలోని యీమరణదండన వార్తలు, పేట్రియట్సు చర్యలవార్తలు యీ ఆశ నెక్కువచేయుచున్నవి.

దీని ఫలితంగా యిచట మిత్రమండలి పట్ల నిర్లక్ష్యం యేర్పడుచున్నది. రోము నుండి రాజకీయ పార్టీనాయకులు విముక్తి చెందిన ఉత్తర భాగానికి వెంటనే పోవాదని మిత్రరాజ్యాల ఉత్తరువు విమర్శింపబడుచున్నది. అచటి రాజకీయ పక్షాలతో జోక్యం కలుగజేసుకోవాలని సేనలు లిబరేషను సెంట్రలుకమిటీ ప్రధానమంత్రి ఇవానో బొనోమిగారికి విన్నవించెను.

కమ్యూనిస్టుపార్టీ పత్రికయగు 'ఉనిట' యిట్లు వ్రాసెను. "ఉత్తరభాగమునందలి పార్టిజానులనుకుంవారు మిత్రరాజ్యాల వంటి మిత్రులే. వారు మిత్రరాజ్యాలు స్థాపించిన మిలిటరీపాలకవర్గాని అటుంచి, అంతకన్న ఎక్కువగా బాలిస్తున్నారు. సంధి నియమాలు త్రోసివేసిరి, ఇటలీ అంతటి రాజకీయస్థితినిగూర్చి పునరాలోచన చేయ నవసరం తెచ్చి పెట్టిరి.

మిలాను రేడియో ప్రకటన నమ్మదగిందేకాని మిత్రరాజ్యాధికారులు యింకను ఎట్టిప్రకటన చేయలేదు.

మరణదండన న్యాయమే

లండను, ఏప్రిలు 29: ముస్సోలిని, అతని సహోద్యోగులను కనబడగానే మరణదండన విధించి చంపడం, ఉత్తర ఇటలీలో నున్న పార్టిజాను సైన్యానికి హక్కుగలదని మిత్ర న్యాయశాస్త్రాధికారులను చున్నారు.

జపాన్ రక్షణలపై అమెరికన్ల అగ్నివర్షం

మణిలా, ఏప్రిల్ 30: చిన్న చిన్న అమెరికన్ నౌకలు మొన్నను కావాల్ సింఘురాకు ఒడ్డున ఉన్న జపాన్ రక్షణలపై శతఘ్నులను పేల్చాయి. పడమటి ఒడ్డున పర్వతాలలోని ఒక విమానాశ్రయం అమెరికన్ల స్వాధీనమైంది.

నిన్నను కొనోయా, కుషీరా, ఇజూమీ, మియజాకీ, మియకోనోజో, కోకోబో లపై అమెరికా విమానాలు దాడిచేసినవి. ఆసందర్భంలో జపాన్‌వాళ్ల వి 12 విమానాలూ, ఒక గాలికోట విమానం నాశనమైనాయట. బహుశా మరి 8 విమానాలు దెబ్బతిని ఉండవచ్చుట.

మరి కొన్ని అమెరికా విమానాలు చైనాసముద్రం, హాంగ్‌కాంగ్‌ల మీదా, ఫ్రెంచి ఇండో చైనా, మలయాల మీదా దాడి చేసినవి.

ఒకనావా సమీపంలో జపాన్ విమానాలు, అమెరికాకారి రెండు ఓడలకు తీవ్రమైననష్టం కలిగించినవి.

జపాన్‌వాళ్ళిక లొంగిపోవలసిందే లేదా?

జపాన్‌వాళ్ళిక లొంగిపోవలసిందేననీ లేదా చావునిజమనీ వాళ్లకిప్పుడు సాధనసంపత్తేకాక ధైర్యము ఉత్సాహముకూడా కొరవడినాయనీ అడ్మిరల్ నిమిట్జ్ నాకా యుద్ధంలో పాల్గొన్న వారితో మాట్లాడుతూ అన్నాడు.

విమానవాహక నౌకకు రూజ్వెల్టు పేరు

ఇవ్వాళ న్యూయార్కులో రూజ్వెల్టు పేరను ఒకవిమాన వాహక నౌకను సముద్రంలోకి వదిలారు. ఈ నౌక బరువు 45 వేల టన్నులు. యుద్ధంలో జయించడం శాంతిని కాపాడడం పరమాశయంగా పెట్టుకొని జీవించిన రూజ్వెల్టుకు ఈ నావను అంకితం చేశారు.

నూలు వడుక్కోండి

నిమ్మబోలు, ఏప్రిల్ 28: చాలినంత నూలులేక ఇబ్బందులు పడుచున్న చేనేత పనివారలకు నివారణోపాయము చెప్పమని చెన్నరాష్ట్ర చేనేత సంఘమువారు గాంధీజీని కోరగా "మీరు, మీ కుటుంబంలోని వారందరూ కలిసి మీకు అవసరమైన నూలువడుక్కోండి" అని వ్రాశారు.

అస్సాంలో గుడ్డ రేషనింగు

షిల్లాంగు, ఏప్రిలు 29: ఇచట వస్త్రాల రేషనింగు అమలు జరిపారు. ప్రతియింటికి కోటానిర్ణయించారు. ఒకధోవతి, ఒకచీర, 10 గజాల ట్విల్లు, 5 గజాల మార్కింగు బట్ట, 5 గజాల లాంగ్‌క్లాతు యిస్తారు.

ఉత్తర ఇటలీలో సుచితేమగు యీవిప్లవ చర్యలవలన ఇటలీ వ్యవహారాలు తిరిగి ఇటలీ ప్రజలచేతికి వస్తున్నట్లు రోములోని రాజకీయవర్గాలవారు భావించుచున్నారు.

ఇరువురు బ్రిటిషు విలేఖరులు 5 వ బ్రిటిషు సేనతో మిలాను చేరినవారు 17 గురు ఫాసిస్టు నాయకుల శవాలనుచూచి మిత్రసైనిక కేంద్రానికివచ్చిరి. ముసోలిని శవాన్ని స్వయంగా చూచామనీ, ప్రజలు గుంపులుగావచ్చి చూచుచున్నారని వారు తెలిపిరి.

యూనాల ద్వేషియు, ముసోలిని మంత్రిగ నుండి రిపబ్లికానిట ఇటాలియానా పత్రిక డైరక్టరగు గియోవని ప్రిజియోసి అరెస్టుచేయబడినట్లు మిలాను రేడియో ప్రకటించెను.

ఉత్తర ఇటలీలో ప్రభుత్వాధికారమంతా సేనలు లిబరేషను కమిటీకి మిత్రసేనాధికారియు ఇటలీ ప్రభుత్వం కూడ కలసి ఒప్పగించెను. కనుక ఆకమిటీ ముసోలినివర్గంవారిని విచారించుటకు న్యాయాధికార మేర్పడినది.

ముసోలినియు, అతని అనుచరులును ఏ ప్రభుత్వవర్గానికీ యిపుడు చెందియుండలేదు. ఇటలీలో యిపుడు న్యాయంగా స్థాపింపబడియున్న పరిపాలనాధికారవర్గానికి విరుద్ధంగా సాయుధ తిరుగుబాటు జర్మను ఏజెంట్లుగా చేయుచున్నారు. ఇటలీ, స్పెయిను, ఆల్బేనియా, గ్రీసు, రష్యను దేశాలన్నింటిపై యుద్ధంచేసిన నేరం ముసోలినివర్గంపై గలదనుటకు సందేహంలేదు. రాజకీయ నిర్ణయాలతో వెంటనే శిక్షింపబడవలసినవారేగాని, న్యాయస్థాన విచారణ అనవసరమనుప్రధాన యుద్ధనేరస్థులు హిట్లరు వర్గానికి చెందిన వాడు ముసోలిని, కనుక అట్టి శిక్షయే అర్హమని లండనులో అనుచుంటున్నారు.

ముసోలిని ఉత్తరువులవలన యెక్కువ నష్టపడింది. ఉత్తర ఇటలీదేశమే.రోములో యిట్టువంటి నేరస్థులపై జరిగిన దీర్ఘవిచారణలు విలంబనమునకును ఉత్తర ఇటలీలో యీమరణదండనకును యెంతో వ్యత్యాసం గలదు. ప్రధాన యుద్ధనేరస్థుడు శిక్షింపబడుటకిదే మొదలు. ఈసత్వర చర్య ఇటలీలో రాజకీయ వాతావరణాన్ని యెంతో యుక్తపరచును. దేశంలో యింకను మిగిలియున్న ఫాసిస్టులను తొలగించుటకు యీచర్య యెంతయు తోడ్పడును.

లక్ష్మీకాంతం కేసు

'కుట్ర జయానందం కల్పన'

శ్రీ కె. ఎం. మున్షీగారి వాదం

చెన్నపురి, ఏప్రిల్ 30: లక్ష్మీకాంతం హత్యకేసు సెషన్సు విచారణలో న్యాయ॥ సర్ మాక్‌కాగారి ఎదుట ఇవాళ శ్రీ కె. ఎం. మున్షీగారు డిఫెన్సు వాదాన్ని సాగిస్తూ ఇల్లా చెప్పారు:

జయానందం మొదట పరసువాకం టేషాపు దగ్గర పనివేలు, రాజబాదర్, నాగలింగాలను చూశానన్నాడు. తర్వాత పెరంబూరు బారక్సు రోడ్డుపై ఉన్న పేషాపు గా మార్చాడు. మొదట వడివేలు ముప్రధాన పాత్రనాక్రింద వర్ణిస్తాడు. తర్వాత ప్రకటనల్లో అప్రధానుణ్నిగా మారుస్తాడు. మునుస్వామి వాళ్ల సాక్ష్యానికి అనుగుణంగా మార్పులు చెయ్యటానికి ప్రయత్నించి కలగాపులగం చేశారు.

'జయానందం అసత్యవాది'

అని మీరు అంగీకరిస్తారా ఇక వేరే మాటలేదు. అతను చెప్పింది సత్యమని నమ్మితేనా అతను చెప్పిన ప్రధాన అంశాలు ఇతర సాక్షులు ఎంతవరకు బలపరచారు, ఋజువు చేశారు అని గమనించాలి.

కోర్టువారు:—జయానందం చెప్పింది జ్యూరీవారు నిజమని నమ్మితే ముద్దాయిలను నేరస్థులని ఆ ప్రకారం చెప్పతగియున్నారు.

మున్షీ గారు:—జయానందంకథ నమ్మకపోతే బాగేలేదు. నమ్మారంటే ఆ ప్రకారం వారు నేరస్థులని జ్యూరీవారు అభిప్రాయాన్ని వెల్లడిస్తే వెల్లడించవచ్చు. నేను ముఖ్యంగా మరీ మనవిచేసేది ఏమంటే అతను చెప్పింది ఇతరసాక్షులు ఎంతవరకు బలపరచారని?

కమలనాథన్ సాక్ష్యపరిశీలన

ముందు కమలనాథన్‌ను తీసుకుందాం. కమలనాథన్ మిల్లులో కూలిపనిచేసే దొంగనేనపునేరం ఆరోపించబడినవాడు. లక్ష్మీకాంతానికి అబద్ధాలన్నీ పోసన్రేసిన వాడు. డిసెం 11వ తేదీ పోలీసులు అతన్ని పట్టుకు వెళ్లారు. తరువాత ఆతనంతట తానే స్టేషనుకు పోయాడట. మొదటి వాఙ్మూలంలో వాల్టాక్సు థియేటరుమాట గాని, సారంగపాణివీథి మాటగాని చెప్పలేదేమని కోర్టువారు అడగ్గా అది స్మరణకురాలేదని కమలనాథన్ చెప్పాడు. నువ్వు కుట్రదారులలో ఒకడవా అని నేనడిగితే 'అవ్వే' అన్నాడు కాని జయానందం ప్రకారంఇతడేప్రధానకుట్రదారుడు. భాగవతార్, కృష్ణను వాగ్దానంచేసిన మిగతాసొమ్ము అందచేసే పూచీ తనదని ఇతను భారం వహించాడు. జయానందం, చెప్పింది అబద్ధమని కమలనాథన్ అంటున్నాడు. జయానందం, కమలనాథన్ సాక్ష్యం కలవలేదు.

పరస్పర విరుద్ధమూ, అసత్య పూరితమూ

లక్ష్మీకాంతాన్ని మొదట పొడిచిన రోజు కమలనాథన్ జ్ఞాపకం లేదంటాడు. భాగవతారుమూసింది అక్టోబరులోనని ఒకసారి సెప్టెంబరులోనని ఒకసారిఅంటాడు. శ్రీరాములునాయుడు, భాగవతారును సెప్టెంబరు ఆఖరు వారంలో ఒకనాడు రాహుకాలం వెళ్లాక 4 గం. చూశానంటాడు. ఇతని సాక్ష్యాన్ని క్రాసు పరీక్షనుపరీక్షిస్తే ఇదంతా కల్పనగానే ఉంది. జయానందాన్ని బలపరచటానికి బదులు, కమలనాథన్ జయానందం చెప్పిందాన్ని నాశనంచేశాడు.

కోర్టువారు: జయానందం కమలనాథన్ కూడా ఒక కుట్రదారుడని చెప్పినప్పుడు ఇతను కాదంటున్నపుడు, ఇద్దరు కుట్రదారుల సాక్ష్యం యెల్లా సరిపడుతుంది?

మున్షీ గారు:—సరిపడక పోవటం సహజమే నని కోర్టువారి అభిప్రాయం. కమలనాథన్‌ను డిసెం 7 వ తేదీ సాయంత్రం కనిపించి భాగవతారు చేత ఉద్యోగం ఇప్పిస్తా రమ్మంటాడు. ఈ కొత్త మనిషిని లక్ష్మీకాంతాన్ని చంపటానికి చేసే కుట్రకు వాల్టాక్సు థియేటరుకు రమ్మని ఆహ్వానిస్తాడు! ఇంతకన్న అసత్యం ఏముంటుంది. వీరిద్దరి కథయూ పరస్పర విరుద్ధాలే గాక అసత్య పూరితాలు.

వాల్టాక్సు థియేటరు

కమలనాథన్ ముందు అసలు వాల్టాక్సు థియేటరులోని మేకప్ రూంలోకి వెళ్లలేదంటాడు. ఎవరు దైపునుంచి లోపలికి వచ్చానంటాడు. ఎవరు దైపునుంచి వస్తే లోకి వచ్చేలోపల్లో రావాలి. కాని పెద్దగది చిన్న గదిలోకి రాదు. మేకప్‌రూం చిన్నదిగాదు లోకికాదు. చాలా పెద్ద దంటాడు. ఎంతవాడును ఉన్నదంటే తెలుసుకోలేదన్నాడు. ఒకసుమ్మని కొంత పెద్దదని ఎదురులేదంటాడు. దాన్నిబట్టి అతనికి ఎవరో చెప్పిన సమాచారాన్ని బట్టి ఈకథ అంత అల్లారుగాని థియేటరు లోపల చూడలేదు. ఆ గదిలో భాగవతారు తిన్నగా చూశానంటాడు. ఆరోజున కృష్ణను ఉల్లో లేదు.

కృష్ణన్ సేలంలోవున్నట్లు సాక్ష్యం

కృష్ణన్ ఆనాడు సేలంలో ఉన్నాడని రుజువులు తెలుపుతున్నాయి. హెడ్‌క్లార్క్ హాస్పిటల్ రిజిష్టరు యిచ్చిన సాక్ష్యంకూడా ఇందుకు ఉంది. తిరువేంగడం దమయంతి కలిస్తే అందులో వ్రాసిన ఉత్తరాలుంటుకాలా అది సరిగ్గా వ్రాసినదని స్పష్టంగా ఋజువైంది. 8 వ తేదీన కృష్ణన్, మనోహర నరసింహ థియేటరు ఆఫీసుకు వచ్చి టెలి రికార్డు ఇస్తున్నట్లు డయిరీలో వ్రాసిన దాన్ని రికార్డిస్టు నారాయణస్వామి చెప్పాడు. 7 వ తేదీ రిహార్సల్సు లేవని చెప్పాడు. ఆ నాడు రిహార్సల్సు లేకపోతే ఉన్నాడు రికార్డింగ్ లేదన్నాడు. ఆనాడు కృష్ణన్ కూడా వచ్చినట్లు డైరక్టరు రామన్, రామన్ టెయిడ్, సౌండ్ ఇంజనీరు చెప్పారు. ఆ రికార్డులు సరియైనవని క్రాసుపరీక్షలో ప్రాసిక్యూషనువారు ఎంతమాత్రం ఋజువు చెయ్యలేకపోయారు.

రామన్ ఈసాక్ష్యం ఇవ్వటానికి వద్దామనుకున్నాననీ కాని సమయంవచ్చింనాకా రాలేదన్నాడు. ఒక హాస్యనటుడు సరిగా మరో హాస్యనటుడు రావటం విచిత్రమైన, అపూర్వమైన అంశం అవటంచే ఆరోజు మరవలేదని కమెడియన్ టెయిడ్ చెప్పాడు.

కృష్ణన్ సేలంనుండి ఉత్తరం వెళ్లినట్లు మెయిల్ ఆర్. ఎం. ఎస్. లిస్టు చెబుతోంది. అది 6 వ తేదీన రాగా 7 వ తేదీ పుట్టినట్లు పోస్టా బంట్రోతు సాక్ష్యం ఇచ్చారు.

అంతకన్న ప్రబలసాక్ష్యం ఏంకావాలి? అతను సేలంలో ఉన్నట్లు ఇంత ప్రబల సాక్ష్యం ఉండగా, సేలంలోఉన్న ఈ ప్రముఖనటుడు ఎవరికంటా బడకుండా అజ్ఞాతంగా ఏకారుమీదో మద్రాసులో వాల్టాక్సు థియేటరులో చేరిన హంతకులకు రు 500 సొమ్ము అందచెయ్యటానికి అవతరించారంటే నమ్మగలరా? అది స్వప్నమా? అది జయానందం భావనలోనూ కల్పనలోనే సాధ్యం కావాలి. లేదా అతనికి లాకప్‌లోనూ, సైదాపేట జెయిల్లోనూ ఎవరో బోధచేసి ఉండాలి. అంతకన్న ఇది ఎన్నటికీ నమ్మదగిందికాదు.

ఇతరసాక్ష్య పరిశీలన

దొంగసైకిళ్లు అమ్మే మున్సుస్వామి నాయుడిపై దొంగనేరానికి కేసు పెట్టకుండా దొంగసాక్ష్యం ఇవ్వటానికి తీసుకవచ్చారు. పసువులపాకవద్దర నుంచున్న వాళ్లనుగూర్చి జయానందం, మునుస్వాములసాక్ష్యం విరుద్ధంగా ఉంది. ముగ్గురు ఆదిద్రావిడులు తన పాకవద్దర ఉన్నారని చెప్పిన మునుస్వామి, నాగలింగాన్ని చెప్పినప్రకారం గుర్తించలేదు. పడిపోయిన పాకనుంచి పరుగెత్తుకుపోయి మరి జయానందం అన్నాడు. వీళ్లు, నెల్లుచెల్ల వీధిని, వెంకటాచలముదలివీధుల్లోంచి పరుగెత్తుకు వస్తుంటే పూర్తిగా చూశానని చిట్టిబాబూ, మదనగోపాలూ అన్నారు. హత్య చెయ్యటానికి వచ్చిన హంతకులు అంతదూరం వాళ్లను కనుపించటానికి ఆవీధులన్నిట్లో పరుగెత్తిరి అంతదూరానమూతారా? కొన్నిపు పరుగెత్తారన్నాడు. కాస్సేపు నడిచారన్నాడు. నడకకాదూ, పరుగూ కాదు. తొందరగా అంగలువేశారన్నాడు. వారు పిసక్క యెందుకు చూస్తూపోయారంటె మాకేం తెలియదన్నాడు. వేళలు తిన్నగా చెప్పలేదు. ముఖ్యమైన విషయాలు స్పష్టంగా చెప్పలేదు. స్వల్పమైన విషయాలు తనకు కావలసినట్లు చెప్పాడు. ఆదిద్రావిడులను చూశామన్నారు. నాగలింగం ఆదిద్రావిడుడు కనిపించాడు. రాజాబాదర్ పొట్టివాడూ, లావైనవాడు కాదు. ఈ ఇద్దరి సాక్ష్యం, జయానందం సాక్ష్యం సరికలవలేదు. నెల్లుచెల్ల వీధి అంతా పరుగెత్తుకొంటే వీళ్లు అదిట్లు కొట్టువద్దరనుంచిచూడలేరు.

కృష్ణన్ న్యూటోన్ స్టూడియోలో సుమారు 50 వేలైనా ఖర్చుచేసి లక్ష్మీకాంతం వ్రాతల నాకిస్తానని కథలు వచ్చునన్న చెప్పింది కథే గాని ఋజువు కాలేదు. వాల్టాక్సు థియేటరులో 7 తేదీ సాయంత్రం 7 గం. లకు కృష్ణన్ అన్నాడనటానికి తగిన ఆధారం, ఋజువు చూపించలేదు. భాగవతారు, శ్రీరాములు నాయుడు, కృష్ణన్‌లు పైసాయి దాకా పోయినా అడ్డు పడతామన్నదానికి కథలు రాముడన్న కోటమాట తప్పితే వేరే ఋజువులేదు. మొత్తంఅంతా జయానందం కథపైనే ఆధారపడి ఉందిగాని దానికి ఋజువు ఏనాడనూ కనిపించదు.

సేలం చేరిన ఉత్తరం పడిన నాగ తెలపటానికి పోస్టల్ అధికారులు రికార్డులు అంపర్వేరలో లభ్యపడినట్లు చెప్పారని అడ్వోకేటు జనరల్ రాజమన్నారు గారు కోర్టువారికి తొలుత విన్నవించారు.

బళ్లారి రయితుల ఋణాలు

బళ్లారి, ఆల్లూరు, సిరిగుప్ప తాలూకాలందు వ్యవసాయదారుల ఋణాలు 1354 ఫసిలీ వాయిదాలు 1355 ఫసిలీ వరకు వాయిదా వేయబడెను.

గుంటూరు జిల్లా రైతు వైజ్ఞానికసభ

కాళేశ్వరరావుగారి ప్రసంగం

గోవాడ, ఏప్రిల్ 28: గుంటూరుజిల్లా రైతువైజ్ఞానికసభ గోవాడలో శ్రీ కస్తూరిబా గాంధీ నగర్‌లో కల్లూరి చంద్రమౌళి (రాష్ట్ర అసెంబ్లీ అధ్యక్షులు) గారి అధ్యక్షతన జరిగింది.

శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు సభను ప్రారంభిస్తూ నిర్మాణ కాంగ్రెసు ఉద్యమములలో గుంటూరుజిల్లా ప్రాముఖ్యతను వర్ణించారు. ప్రస్తుత కాంగ్రెసు నిర్మాణ కార్యక్రమము వివరించారు. కమ్యూనిస్టులను గురించి ఇలా చెప్పారు.

కమ్యూనిస్టుల హింసావిధానమునుగురించి శ్రీ మహాత్మాజీతో చెప్పినందుకు నన్ను, రైతులలో ప్రబోధను గలిగించుచూ రైతులు వెనదారి పోకుండా కాంగ్రెసు ఆదర్శములతో రైతుకాంగ్రెసును ఏర్పాటుచేసి రైతులను కాంగ్రెసు పంథాలో నడుప బూనుకొన్నందుకు ఆచార్యరంగాను, రాష్ట్ర అసంబ్లీవారు కమ్యూనిస్టులను కాంగ్రెసులో జేర్చుకొనకుండా చేసినందుకు అధ్యక్షులైన కల్లూరి చంద్రమౌళిగారిని, తెనాలి మీటింగులో తిట్టినవారు కమ్యూనిస్టు నాయకుడు, పి. సి. జోషిగారు. రష్యాను జర్మనీకి స్నేహముగా వుండినపుడు కమ్యూనిస్టులు బ్రిటిషు సామ్రాజ్యమును ద్వేషించినారు. జర్మనీ, రష్యా యుద్ధము వచ్చిన తరువాత వారి పంథామారి బ్రిటిషు సామ్రాజ్య శక్తులతో కలిసి పనిచేయవలయునని బ్రిటిషువారిని పొగడుచున్నారు. రష్యా యుద్ధమునకు దిగకముందు సామ్రాజ్య యుద్ధమని దీనితో సంబంధములేదనిరి. రష్యా యుద్ధములోకి దిగగానే ప్రజాయుద్ధమని ప్రజలంతా యీ ప్రజా యుద్ధములో చేరవలయునని ప్రచారము సాగించినారు. మనము అప్పుడు ఇప్పుడుగూడా వకటే పద్ధతి ప్రజాయుద్ధము గాదని, యిదియే ప్రజాయుద్ధమైన 40 కోట్లమంది భారతీయులకు తెలియకుండా యుద్ధములోకి ఎలా దింపుతారు? కాంగ్రెసుకు, వారికి ఆశయములలో తేడావున్నది. వారికి మనకు పొత్తు ఎలా కుదురుతుంది? వారిపద్ధతి వారు విడిగావుండి చేసుకొంటే మాకు నిమిత్తం లేదు. మమ్ములను కాంగ్రెసులో చేర్చుకోండి అంటే ఆదర్శములు వేరు అయితే ఎలా చేర్చుకొనుట? వారికి మనకు ఆశయములలో చాలా తేడా వున్నది. వారి పంథా వారు మానకోక మనలో చేరుతామంటారు ఎందుకు? మనము ఏ విధముగా సంఘములు పెట్టుకొంటే వారికి ఎందుకు? మన నాయకులు జైళ్లకువెళ్లి అష్టకష్టములుపడుచూ స్వాతంత్ర్యము కోలుపోతే వీరు ప్రభుత్వమువారికి యుద్ధప్రయత్నములకు సహాయపడుతామని చెప్పుకొని వారిసంఘములకు స్వేచ్ఛ కొనినారు. అదేనా వారు చేయవలసిన బాలీయవిధానము? వారు 1942లో గ్రామాలకు వెళ్లి కాంగ్రెసుపేరు చెప్పుకొని ప్రజలను పెడదారిలో పెట్టినారు. అట్టి సమయంలో పోలీసువారికి వారు ఉపయోగపడి పోలీసువారిని వారు ఉపయోగించుకొని వారి ప్రతిపక్షులను పట్టియిచ్చినారు. తరువాత మహాత్మాజీ విడుదలైనారు. మహాత్మాజీ స్టేటుమెంటు వెలువడగానే అటుయిటు ఉభయభ్రష్టులైనారు. 1942 వర్కింగుకమిటీలోని రాజేంద్రప్రసాదు సాక్షివారి వనియు లేనిపోని నిందలుమోపి ప్రచారము చేసినారు. యిట్టిపనులు వారు చేసినందుకు వారికి రాజకీయశత్రు కాంగ్రెసులో నుంచి వెడలగొట్టుటే. ఇందువల్ల ప్రజలకు యిచ్చేటందుకు కార్యక్రమము లేక కాంగ్రెసు వారిని ద్వేషించుట, తిట్టుట, వారిపై గౌర్జన్యచర్యలు జరుపు కార్యక్రమము పెట్టుకొని సాగించుచున్నారు. అందువల్ల భారత కమ్యూనిస్టు పార్టీ వారిని కాంగ్రెసులోనుంచి వెళ్లగొట్టినారు కాంగ్రెసువారు. రైతులను, కార్మికులను, విద్యార్థులను, యువజనులను, మహిళలను కాంగ్రెసు పంథాలో నడుపుటకు పూనుకొని ఒక్క జాతీయ పతాకము క్రింద రైతు, కార్మిక, ప్రజా రాజ్య స్థాపనకు పూనుకొనినారు. స్త్రీల స్వాతంత్ర్యమునుగూర్చి మేము యేదో అనినామని కమ్యూనిస్టులు ప్రచారముచేయుచున్నారు. మేము స్త్రీ స్వాతంత్ర్యమునకు వ్యతిరేకులము గాము. కాంగ్రెసు ఆశయము ప్రతివారికిస్వాతంత్ర్యము గలుగజేయుటే. మన స్త్రీలు భర్త బ్రతికి వుండగానే మంగళ సూత్రములు త్రెంపి పారవేయు స్వాతంత్ర్యము పనికిరాదు అని చెప్పుచున్నాము. మనదేశ కట్టుబాట్లు, మన నాగరికతను నాశనము చేయువారి పద్ధతులు, వారి పార్టీ విధానము చదివి వినిపించి గాంధీజనునకు బోల్షివిజములకు గల భేదాను వివరిస్తూ ప్రపంచపీడిత ప్రజలకు ఆదర్శప్రాయులైన మన దేశ స్వాతంత్ర్యపోషులైన మహాత్మాజీ నాయకత్వమునసే త్వరలో స్వాతంత్ర్యము పొందగలమని శ్రీ కాళేశ్వరరావుగారు చెప్పారు.

సభాధ్యక్షులు శ్రీ చంద్రమౌళి గారు రైతులకు కావలసిన జేమో వివరిస్తూ ఇలా ఉపన్యసించారు: రైతాంగముకు వున్న ... నిజముగా ... ప్రజానీకము ప్రజలకు ఆహారము కావలెను. ఆహారము కావలెనంటే వ్యవసాయము చేయవలెను. ఏమిలేకపోయినా జీవించవచ్చునుగాని ఆహారము లేకపోతే జీవించజాలము. అందువల్లనే మన ప్రాచీన భారతదేశములో వ్యవసాయమే ప్రధానముగా గ్రామపరిశ్రమలు, గ్రామ వ్యవస్థలను యేర్పాటుచేసినారు. ప్రపంచము వ్యవసాయమే ఆధారమని బోధించుచున్నది. నవీనయంత్ర పరిశ్రమ ఎప్పుడైనా కూలిపోయిన ప్రజలు జీవించలేరు. అందువల్ల మనకు వ్యవసాయము గృహపరిశ్రమలే ఆధారము. మన రైతు వ్యవసాయము ఎలా అభివృద్ధి చేయవలయునన్నను రైతులేకపోవుచున్నాడు. నానాటికి రైతు నిస్సారమైపోవుచున్నాడు. ప్రభుత్వము పరాయిదయినందున యిలా జరుగుచున్నది. రైతు ఆర్థికపరిస్థితులు బాగుపడి వ్యవసాయాభివృద్ధి గలుగుటకు ప్రజాప్రభుత్వము అవసరము. అది లేనంతవరకు దేశములో కరువుకాటకములు పోవు. యితర దేశములలో తిండిలేక యింతవరకు చనిపోయినవారు లేరు. మన దేశములో లక్షలాదిప్రజలు చనిపోయినారు. యితర దేశములలో ప్రజలకు బాధ్యతవహించు ప్రభుత్వములు వున్నవి. మనకు అదిలేదు. స్వాతంత్ర్యము మనము ఎంతో త్యాగములు చేసినగాని లభించదు.

శ్రీ కొల్లపూడి సీతారామశాస్త్రి గారు మహాత్మాజీ నిర్మాణ కార్యక్రమమును వివరిస్తూ యెప్పటికైనా నిర్మాణ కార్యక్రమమువల్లనే దేశమునకు స్వాతంత్ర్యము సిద్ధించునని చెప్పారు.

శ్రీమతి బి. శకుంతలాదేవిగారు మహిళా ఉద్యమమును గురించి తెలుపుతూ కాంగ్రెసు ఆదర్శము స్త్రీ స్వాతంత్ర్యమేగాన, కాంగ్రెసు ఆదర్శములతో పనిచేయుచూ స్వాతంత్ర్యమునకు చేయూతగా పనిచేసెదమని తెలిపారు.

బుర్రకథ పాడిన తర్వాత సభ పూర్తయింది.

గోవాడసభ తీర్మానాలు

మహాత్మాగాంధి నాయకత్వమునందు సంపూర్ణ విశ్వాసము ప్రకటిస్తూ వారి నిర్మాణ కార్యక్రమమును కొనసాగించ దలచినారు.

రైతు రాజకీయ ఆర్థిక సమస్యలేవియు జాతీయప్రభుత్వముచేగాని పరిష్కరింపబడజాలవని దృఢాభిప్రాయము వెల్లడించుచున్నారు.

ఫారెస్టుభూముల పద్ధతి పూర్తిగా రద్దుపర్చి బాహాటముగా పశువులున్న చోట్ల మేతమేయనియ్యవలెనని, వ్యవసాయ సంబంధమైన పనిముట్లు నాగలి నాగలిదుంప, గొర్తి, అప్పలు వగైరాలకు రైతులు అడవులలో ఉచితముగా కట్టె తెచ్చుకొనుటకు ఫారెస్టు డిపార్టుమెంటు ఆర్డరు యివ్వవలయునని, ఫారెస్టులో సేద్యమునకు లాయఖుగావుండు భూములను బీదరైతులకు కూలి సంఘాలవారికి 5 ఎకరముల చొప్పున ఉచితముగా యివ్వవలయుననీ ప్రభుత్వమువారిని కోరారు. వెల్లూరు, సత్తెనపల్లి తాలూకాల వాగునీరు ఆనకట్ట కట్టి ఆ నీరును వేల్పూరు చెరువుకు పెట్టినట్లయిన 1500 ఎకరముల మాగాణికావింప వచ్చుననియు సత్తెనపల్లివద్ద భృగుబండ వద్దవాగునకు ఆనకట్టకట్టిన 4, 5 గ్రామములకు మాగాణి అవునని యీ పద్ధతి చేయవలయునని కోరారు. తాడికొండకు ప్రక్కగా పోవుచున్న పెద్ద వాగుకు అడ్డముకట్టి ఆ నీరు ఆ చెరువుకుపెట్టిన ఆ చెరువుక్రింద 3 వేల ఎకరములు మాగాణి సాగుకు పనికివచ్చును. చెరువు ఆయకట్టు 800 ఎకరములు వున్నది.

ప్రస్తుతము యుద్ధపరిస్థితులవల్ల రైతు వ్యవసాయపు ఖర్చులు పెరిగినందున ధాన్యమునకు పురిషెడ్డ 166 పౌనుల బస్తా 1 కి రు 12/-లు ధర నిర్ణయించవలయునని ప్రభుత్వమువారిని కోరుచున్నారు.

ప్రభుత్వము వారు తలపెట్టిన రైతుల వ్యవసాయాదాయంపై పన్ను విధించుట చాలా అన్యాయముగాన సదరు బిల్లును వెంటనే ప్రభుత్వమువారు రద్దుపరచవలయునని కోరుచున్నారు.

కాంగ్రెసు కమ్యూనిస్టు తగాదా

25 మంది అరెస్టు

తెనాలి, ఏప్రిల్ 28: అప్పికట్లూరు వద్ద 25వ తేదీన కాంగ్రెసు కమ్యూనిస్టు కిసానులకు జరిగిన సంఘర్షణ సందర్భములో పోలీసువారికి రిపోర్టుచేయబడినది. పోలీసువారు విచారించి కమ్యూనిస్టు పార్టీకి జెందినవారిని 16 మందిని కాంగ్రెసుపార్టీకి జెందినవారు 9 మందిని అరెస్టుగావించి సబ్ జైలులో నుంచిరి. యీ రోజు వీరినందరిని తెనాలి డెప్యూటీకలెక్టరు వద్ద హాజరుపెట్టిరి. యిరుపక్షములవారును వారి పక్షీయులను జామీనుపై వదలవలసినదిగా పిటీషనులు దాఖలుచేసిరి, కలెక్టరు విచారించి అందరిని జామీనుపై వదలిరి.

కర్ణాటకగానఫణితి

పర్వతనేని వీరయ్యచౌదరి గారి సంగీతము

మదరాసు, ఏప్రిల్ 29: నిన్న సాయంత్రము ఆరుగంటలకు చెన్నపురి ఆంధ్ర మహాసభా వారి యాజమాన్యాన శ్రీ పర్వతనేని వీరయ్యచౌదరిగారి పాట కచ్చేరి జరిగింది. మద్రాసు రాష్ట్రీయ ప్రెసిడెన్సీ మేజిస్ట్రేటు శ్రీ యస్. వెంకటేశ్వరన్ గారు అధ్యక్షత వహించినారు. శ్రీచౌదరిగారు త్యాగయ్యకృతులను వారు తెలుసుకొన్న రీతిపద్ధతిలో పాడి వినిపించినారు. ఇంకా క్షేత్రయ్యపదాలను జావళీలను కూడా పాడినారు. సభాసదులు చౌదరిగారి వినూత్నపద్ధతికి ఎంతో ఆనందించినారు.

అధ్యక్షులను సభాసదులకు పరిచయపరుస్తూ అడ్వొకేటు జనరల్ పి. రాజమన్నారుగారు ఈ విధముగా చెప్పినారు. "త్యాగరాజకృతులను ఈనాడు పాడేవారు అందరున్నూ భావమునకు ప్రాధాన్యత ఇవ్వకుండా కేవలము సంగీతానికే ప్రాధాన్యత ఇచ్చి పాడుతున్నారు. వీరయ్యగారు అట్లా కాకుండా భావము సంగీతాన్ని మేళవించి ఏ ఆనందములో ఉన్న భావాన్ని వీరు హానీయకుండా పాడుతున్నారు. అంతేకాదు. అసలు త్యాగరాజు ఈవిధముగా తన కృతులను పాడినారా అనిపించేట్లు పాడుతున్నారు. అధ్యక్షులు సంగీతప్రియులు తెలుగు బాగా వచ్చినవారు. వారు ఈనాడు అధ్యక్షులుగా ఉండడానికి ఎంతో అర్హులు, అని. అధ్యక్షులు వెంకటేశ్వరన్ గారు ప్రసంగిస్తూ వీరయ్యగారి గానఫణితిని మెచ్చుకొన్నారు. త్యాగయ్య కృతులకు జీవము పోస్తున్నారని చెప్పినారు. తరువాత శ్రీ దువ్వూరు నరసరాజుగారి వందన సమర్పణముతో సభ సమాప్తమయింది.

ఆ. గోవిందాచారిగారి వివాహం

నెల్లూరు, ఏప్రిలు 30: శ్రీ ఆత్మకూరి గోవిందాచారిగారు, ఏలూరు కాంగ్రెసు పెద్దలు 22 వ తేదీన నెల్లూరులో రెండో వివాహం చేసుకున్నారు. వివాహానికి మాజీమంత్రి గోపాలరెడ్డిగారు కూడ హాజరయినారు. వధువు శ్రీ కొమాందూరి వెంకటకృష్ణమాచారిగారి రెండో కుమార్తె.

అసెంబ్లీ ఉపఎన్నిక

కీ॥ శే॥ ఉమ్రా అలీషా గారిస్థానే కేంద్ర శాసనసభకు ఉత్తర మదరాసు మహమ్మదీయ నియోజకవర్గమునుండి ఉపఎన్నిక తేదీలు ప్రభుత్వంవారు యీ దిగువరీతి నిర్ణయించిరి:

నామినేషన్లు మే 11. స్క్రూటినీ మే 17. ఓట్లిచ్చుట జూను 15.

మంగళ సూత్రము కట్టే విషయమున భేదాభిప్రాయము

పొన్నూరు, ఏప్రెల్ 29: ఇక్కడ ఒక కళావంతుల పిల్లను ఒక ఏలూరు కమ్యూనిస్టుకు వివాహము చేయ ఏర్పరచుకొనిరి. మంగళ సూత్రమును కట్టుట కమ్యూనిస్టుల పద్ధతికి విరుద్ధమని పెండ్లి కుమారుడు అంగీకరించలేదు; అందు విషయమై ఘర్షణ జరిగి చివరకి పెండ్లి ఆగిపోయెను. (స్వ. వి.)

రాజమండ్రి, ఏప్రెల్ 24: అబ్కారి నియంత వర్కర్సు యూనియన్ రెండవ వార్షికోత్సవం ఈ 21, 22 లలో సి. వి. కె. రావుగారి అధ్యక్షతను జరిగింది. గుంటూరు అప్పలస్వామిగారు జండాను ఎగరవేశారు. తంబి వెంకటసుబ్బయ్యగారు సభను ప్రారంభించారు. సభవారు ఉత్తరసర్కారు జిల్లా ప్రజలకు తోడ్పడుతున్న సివిల్ రిలీఫ్ కమిటీని ఆంధ్ర మెడికల్ అసోసియేషన్ వారిని అభినందించారు.

జిల్లాలో 58 రకముల విధ అమ్మకము ఉంటంచేత ప్రజల కనీసం పొగాకుకు ... కలుగుతోందని, తూర్పు గోదావరి జిల్లాలో ఆయాలుకు అమలు లేకుండా చేయాలని దొరతనంవారిని కోరారు.

కృష్ణాజిల్లా బందరు తాలూకా బోర్డు ప్రాథమికోపాధ్యాయ సంఘం 5 వ వార్షికోత్సవ సభ నడకుదురులో ఈ 21 వ తేదీన శ్రీ మద్దిపాటి ... ప్రసాద్ బహదూర్ గారి అధ్యక్షతను జరిగింది. ఆహ్వాన సంఘాధ్యక్షులు నాదెళ్ల శివరామకృష్ణయ్య చౌదరిగారు ప్రాథమిక విద్యను సంస్కరించ వలసిన ఆవశ్యకతను గూర్చి ఉపన్యసించారు.

ఆంధ్రరాష్ట్ర జాతీయ రచనాసంఘ సర్వసభ్యసమావేశం బెజవాడలో మే 5 న జరుగునని గుడిపల్లి కుటుంబరావుగారు వ్రాస్తున్నారు.

కలకత్తా, ఏప్రిల్ 17: ఆంధ్రసంఘం భవన నిధికోసం ఆంధ్ర ఎమెచ్యూర్స్ 15 వ తేదీన కాశీశ్వరీ థియేటర్సులో ... తెలుగునాటకం ఆడారు. బెంగాలీలు, యూరపియన్లు ఇతర రాష్ట్రీయులు వెయ్యి మంది నాటకం చూచి మెచ్చుకొన్నారు. ఎమెచ్యూర్స్ సంఘంవారు ఈ వరకు కృష్ణ రాయబార నాటకంతోనే 455 రూపాయలు భవననిధి కిచ్చారు.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No 7, Thambu Chetty Street, G.T. Madras.

న్యాయసమత్వాలకు పునాది వేయవలెను

శ్రీ విజయలక్ష్మి ఉద్బోధ

శాన్ ఫ్రాన్సిస్కో, ఏప్రిల్ 27: "గొప్ప దేశములు మూడు, నాల్గు, లేదా ఐదు లేదా లోచించిన దేశములు, రాగీలు మున్నగు రాజకీయతంత్రములవల్ల ప్రపంచంలో శాంతిభద్రత లేర్పడునని తలచుట కేవలము భ్రమ" అని నేడిచట జరిగినభారతస్వాతంత్ర్యప్రచారసభలో శ్రీమతి విజయలక్ష్మి ప్రకటించెను. అమెరికాలోని భారత సంఘముల వారు భారత స్వాతంత్ర్య ప్రచారమునకై మిత్రదేశముల భద్రతా సభతో బాటు ఈ సభను యేర్పాటు చేసినారు. "ప్రపంచములో న్యాయము, ధర్మము, సమానత్వము యేర్పడుటకు యిప్పుడు పునాదులు వేయవలసియున్నది. ఇట్టి పునాదులమీద మాత్రమే సుస్థిరమును శాంతిభద్రతా సౌధమును నిర్మింప వీలగును. ఈపని చేసిన యెడల భారతదేశము సంతోషపూర్వకముగాను, సగర్వముగాను ప్రపంచశాంతికి యేర్పడుసభసంఘంలో పాల్గొనును. ఎన్నాళ్లనుండియో మనను కలుషితం చేయుచుండిన లక్ష్యానికి తోడ్పడదు. మానవకోటిని యుద్ధమునుండి రక్షించి వ్యవస్థను ఉంచి యుంచి యుంచు లక్ష్యము తోడ్పడెదరు అని విజయలక్ష్మి పండిట్ చెప్పెను.

ఇవ్వనిచో స్వాతంత్ర్యమును లాగికొనును

భారత స్వాతంత్ర్య సంఘ కార్యదర్శి యగు డా॥ అనూప్‌సింగుగారు యిట్లు చెప్పిరి:

'ఒక జాతి నిర్వహింపవలసిన బాధ్యతలన్నిటిని సంపూర్ణముగా తలదాల్చ భారతదేశము సిద్ధముగా నున్నది. శాంతి రక్షణలో తాను చేయవలసిన పనిచేయ భారతదేశము సిద్ధముగా వున్నది. స్వాతంత్ర్యమివ్వనియెడల భారతదేశము దానిని లాగుకొనును. భారతదేశ సమస్యను శాంతిసభాముఖమున ప్రస్తావించు నైతిక ధైర్యము కొన్ని దేశములవారికి వుండునని ఆశించుచున్నాను."

శ్రీ కృష్ణలాల్ శ్రీధరణి

శ్రీకృష్ణలాల్ శ్రీధరణీగారు యిట్లు చెప్పిరి: ప్రపంచ భద్రతాసంస్థ చార్టరులో భారతదేశమునకు యితర 5 పెద్ద రాజ్యములతో బాటు భద్రతా సంఘములో స్థిరమైన స్థానమొసంగు యేర్పాటు వుండవలెను. భవిష్యత్ యుద్ధబీజములు భారతదేశములో అవలంబింపబడుచున్న సామ్రాజ్యతత్త్వములో వున్నవి. కనుక సభవారు కలోనియల్ సమస్యను వదలివేయ వీలులేదు. భద్రతా సంఘమునందలి ఒక స్థిరమైన సభ్యురాలి కాలిమడమల క్రింద నలిగిపోవుచున్న ఒకదేశపు సామ్రాజ్యతృష్ణను స్వాతంత్ర్యమునకై పోరుచేయు తిరుగుబాటును అణచివేయ 5 పెద్ద రాజ్యముల సమష్టి బలమును ఎన్నటికిని ఉపయోగింప రాదు. ఈ ఐదు రాజ్యముల సైనికబలము యిందుకు ఉపయోగపడుపబడదని ఒక చార్టరు వుండవలెను. ఇట్టి చార్టరు లేనియెడల అమెరికా దేశము సామ్రాజ్యతత్త్వముతో చేతులుకలిపి స్వాతంత్ర్యమునకు ప్రతికూలముగా పోరాడవలసిన స్థితి ఏర్పడవచ్చును."

ప్రధానికి కార్మికపక్ష సభ్యుల విజ్ఞప్తి

వెంటనే నాయకుల విడుదలచేయాలి

లండన్, ఏప్రిలు 28: లార్డు వేవెలు రాయబారం విషయమై డెయిలీ హెరాల్డు ప్రచురించిన వార్తనుగూర్చి ఈ ఉదయము కామన్సుసభ లాబీలలో ఉద్రేకంగా సంభాషణలు జరిగినవి. (ఈ వార్త నిన్న ప్రచురింపబడినది) వేవెలు ప్రయత్నమును ద్రోహదంగా పార్లమెంటు. కార్మికపక్ష సభ్యులు విలియమ్ డోబీ, డా॥ స్మిత్ గారల నాయకత్వమున చర్చిలు ప్రధానికి ఒక లేఖ పంపినారు. పండిత నెహ్రూ, మౌలానా ఆజాద్ మున్నగు రాజకీయఖైదీలను వెంటనే విడుదలచేయవలెననీ, నిజమైన ప్రజాప్రతినిధులతో కూడిన జాతీయప్రభుత్వ మేర్పరుచు ఆశయముతో కేంద్రశాసనసభకు క్రొత్తఎన్నికలు జరుపవలెననీ ఈ లేఖలో కోరారు. ప్రముఖులను ఈ పక్షసభ్యులు నుండంజవేసి, భారత ప్రతిష్టంభన తొలగించవలసిందిగా ప్రధానిని కోరుటకిదే మొదలు.

భారతదేశము విషయమై చర్చ జరుపవలెనని పార్లమెంటుకు పార్లమెంటుకి లేబర్ పార్టీవారు నిన్న నిర్ణయించారని నమ్మకముగా తెలుస్తున్నది. ఈ చర్చ బహుశా మే 10 లేదా, జరుగవచ్చును. వెవెల్ భారతదేశ ప్రయాణంమీద యిది ఆధారపడి యుండునని వేరుగాచెప్ప నవసరము లేదు. ఇక్కడి సంభాషణల పర్యవసానం ప్రజలకు తెలిసేసరికి రాజప్రతినిధి తన కార్యవర్గమువారికి తెలియజేయుట నిశ్చయమని యిప్పుడు చెప్పవచ్చును.

'ఇండియన్ కమిషను' యేర్పరుపబడునా?

గ్రేట్ బ్రిటను అండ్ ది ఈస్టుపత్రిక సూచన

లండను, ఏప్రిల్ 29: "భారతదేశమునకు యింకను బలిష్టమగు యుద్ధకేంద్రముగానే, జపానుపై దెబ్బకొట్టు విషయమాలోచించుటకు వేరొక ప్రభువు ఈ దేశమునకు వచ్చియున్నాడని అధికారుల ప్రకటనలు తెలుపుచున్నవి. ముఖ్యముగా ఈ విషయమును నాలోచించుటకే రాజప్రతినిధి వచ్చియుండవచ్చును. కాని రాజకీయ పరిస్థితుల సందర్భమున దానికి గల ప్రాముఖ్యముగూడ విదితమనుచునే యున్నది." అని గ్రేట్ బ్రిటను అండ్ ది ఈస్టు పత్రిక వ్రాయుచున్నది.

"ఈ సమస్యాధరణ దేశమునకు అంగీకారమగు ఒక రాజ్యాంగ విధానమును స్థూలంగా తయారుచేయుటకు ఒక 'ఇండియా' కమిషనును త్వరలో యేర్పరచు అవకాశము కలదని పత్రిక వ్రాయుచున్నది.

గఫర్‌ఖాన్‌గారి ఆరోగ్యం

పెషావర్, ఏప్రిల్ 29: దేహ స్వాస్థ్యం లేని ఖాన్ అబ్దుల్ గఫర్ ఖాన్ గారు తన లాహోరు ప్రయాణం వాయిదా వేశారు. నిన్న సర్దార్యాబ్ లో డా॥ ఖాన్ సాహెబు గారు ఆయనను పరీక్షచేసి యింకా వారంరోజులపాటు ఆయన విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు. (అ. ప్రె.)

చిట్టగాంగ్ మందుగుండు దొప్పి కేసు ఖైదీలు

కలకత్తా, ఏప్రిల్ 29: కలకత్తాకు చెందిన 40 ప్రముఖపౌరులు చిట్టగాంగ్ మందుగుండుకొతి దొమ్మికేసు ఖైదీలను విడుదల చేయాలని కోరుతూ ఒక విజ్ఞప్తిని పంపియున్నారు. ఈ విజ్ఞప్తిపైన సంతకం చేసిన వారిలో పలు రాజకీయ నాయకులు, పత్రికా సంపాదకులు, విఖ్యాత స్త్రీలు ఉన్నారు. (అ. ప్రె.)

సరోజినీదేవికి పుత్రశోకం

మద్రాసు, ఏప్రిల్ 30: శ్రీ సరోజినీదేవి రెండవకుమారుడు రణధీర నిన్న బెంగుళూరిలో మరణించెను.

శ్రీ శ్రీ డా. శ్యామలశిక ప్రసాదు రావుగారు

సామర్లకోట, ఏప్రిల్ 29: శ్రీయుత డాక్టరు భీమవరపు శ్యామలశిక ప్రసాదరావు గారు మొన్న రాత్రి కాకినాడ ఆస్పత్రిలో హృద్రోగమువల్ల మరణించినారు. వీరు కళావంతుల వంశీయులు, సంస్కరణ కార్యములలోను, వైద్యసేవలోను ప్రసిద్ధులై నారు.

మదరాసు రేడియో

మే 2 బుధవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30: సా॥ 6-50 వి. కదిరివేలుపిళ్లై (నాగస్వరం) మ॥ 1-0: సా॥ 5-3 కే. యస్. విశ్వనాథశాస్త్రి. మ॥ 2-10 వి. ఇ. కుప్పుస్వామి మొదల్యారు మ॥ 2-30 నగరబాలికాపాఠశాల విద్యార్థినుల సంగీతకార్యక్రమం. మ॥3-0 ఏ. వెంకట్రామన్. రా॥ 8-15 లక్ష్మి నటరాజన్. రా॥ 10-0 టాకీపాటల రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు. సా॥ 7-0 నేటి విశేషము. (తెలుగు ప్రసంగం) సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5-0; రా॥ 8-15 సేత్తూర్ సుందరేశభట్టర్ (వీణ) సా॥ 6-0; రా॥ 8-45 అంబూరు అమృతవల్లి, సుందరవల్లి. రా॥ 10-0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, ఏప్రిల్ 30:

వేరుసెనగ: (531 పౌ. బా॥ 1-కి ఎక్సుపోర్టు గిడ్డంగుల) క్రొత్తరకం మెషిన్‌వర్సు డిపో ఆఫీసు రెం 53-12-0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1-కి వెక్కరకం స్టాకు లేదు ఎక్సు పెల్లర్ (పేల్స్ టాక్సులేవక) రు 145-0-0 ఆముదముపప్పు 38 పౌనుగల ఎక్సు 1-కి 19-4-9 కాప్పరకాయలు (పిరోటరకం) 1100-కి 130-0-0 150-0-0; రెండోరకం కొరడాచేరి 95-0-0-105-0-0; ఆముదము (మిల్ డెలివరి) ఎక్సు పెలరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 193-0-0. చక్కెర; కామ్పూరు 52-6-9 53-1-0.

బంగారు, వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటవరకు 1-కి (డిల్లరధర) 52-0-0 పెట్టా బంగారు తులం 76-0-0. పీసువెండి తులం 100-కి (రెడి) 133-0-0 తులం వెండి 1-కి 1-5-6.

నూలుధరలు

మధురమిల్సు:— 20 నెం. బూడిదరంగు (10 పౌ) రూ. 11-9-0. 40 నెం. బూడిదరంగు (10 పౌ) 17-14-0. 60 నెం. బూడిదరంగు (5 పౌ) 19-0-0. 80 నెం. బూడిదరంగు (5పౌ) 25-0-0. కోయంబత్తూరు మిల్సు:- నెం. 20½ కంబోడియా (10 పౌ) 11-10-0. 40 నెం. కామదేను (10 పౌ) 17-14-0. 40 నెం. ఇతరరకాలు (10పౌ) 17-14-0. 60 నెం. కాటారి మొదటిరకం (5 పౌ) 19-0-0. 60 నెం. కాంచన్ (5 పౌ) 19-0-0. 80 నెం. ఇతరరకాలు (5 పౌ) 25-0-0. 100 నెం. ఇతరరకాలు (5 పౌ) రూ. 32-8-0.

షింకియాంగ్‌సమీపంలో జపాన్ నష్టాలు

చుంకింగ్, ఏప్రిల్ 29: షింకియాంగ్ లోని అమెరికా స్థావరానికి సూర్యుని 75 మైళ్లలోపల ప్రదేశంలో చుట్టుముట్టబడిన జపాన్ సైనికులలో 1200 మైనికులు మరణించినట్లు నారుని చైనా ప్రకటించింది.

ఫ్యూనాన్ రాష్ట్రంలో జపానీయులు మూడు చుట్టుకలు ప్రారంభించారని అమెరికానికూడా తిరుగుట్టుచేయుచున్నారని, 300 మంది పైనికులు జపాన్ నష్టం వచ్చినారని, తూర్పు కొత్త 80 మైళ్లలో ఉన్న శిన్‌సియాకోసు సమీపమున జపాన్ సైనికులపై వస్తున్న వ్యూహం బరువుగా తోయబడినట్లుగా చైనావారు ప్రకటించారు.

రైసుమిల్లు అద్దెకు వేలం

పాలకొల్లులోని ఎడ్ల బజారులో

చున్న శ్రీ సూర్యనారాయణ రైసుమిల్లు 21-6-1945 సం॥ నుండి 2 సం॥ రములు గాని పైగా గాని అద్దెకు యిచ్చే నిమిత్తం 7-5-1945 సం॥ రం॥ సోమవారం ఉదయం గం 9-0 లగాయితు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తిగారి 'ఇండియా' మెహాలయం సరసముద్ద వేలం వేయబడును.

మిల్లునకు సంబంధించిన ఆంగ్లపు బాయిలరు, ష్టీము ఇంజను వరుసయిన స్థితిలో వుంది, ఈమ్నారిత్యంం, సప్లయిద్యం, ఏ ఆరు రకంగా దేసుకొనుటకు సదుపాయం కలదు. నాలుగు మిల్లులలో ఎక్కువ హెల్లర్లు కూడా పేసకోని పనిచేయుకొనుటకు వీలున్నది. పాటపాడుచున్నవారు, పాట వివరములు వగైరాలు శ్రీ అడ్డేపల్లి సత్యనారాయణమూర్తిగారిని కలుసుకుని సంగతులు తెలుసుకొనవచ్చును.

N. B. పదుసు రైసుమిల్లులో పంపేస చేయబడిన లోకోమోటివ్ బాయిలరు కలదు. కావలసినవారు దానిని ఖరీదు చేసుకొనవచ్చును.

అడ్డేపల్లి సత్యనారాయణమూర్తి,
పాలకొల్లు, 28-4-45.